


గజ్వేల్ ప్రజా ఆశీర్వాద సభా వేదికపై బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు



వేదికపై రామక్క పాటకు పాదం కలుపుతున్న బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు

# గులాబీవనంగా గజ్వేల్

- గజ్వేల్ ప్రజాఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్
- వేలాదిమంది జనంతో కిక్కిరిసిన సభాప్రాంగణం
- సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు
- సీఎం కేసీఆర్‌కు సబ్బండ వర్గాల మద్దతు

**గజ్వేల్ గులాబీవనంగా** మారింది. తండాలు, పల్లెలు, పట్టణాల తోవలన్నీ గజ్వేల్‌కే దారితీశాయి. మహిళలు, రైతులు, యువకులు, వృద్ధులు ఉత్సాహంగా తరలిరావడంతో గులాబీ జాతర తలపించింది. గజ్వేల్‌లో మంగళవారం సీఎం కేసీఆర్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. సభకు సబ్బండ వర్గాల ప్రజలు వచ్చి బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. సభలో జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలు మార్మోగాయి. కళాకారులు ఆటపాటలతో సందడి చేశారు.బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు జై తెలంగాణ, జై బీఆర్ఎస్ అంటూ నినాదాలతో సభను హోరెత్తించారు.

*– గజ్వేల్/ గజ్వేల్ అర్బన్/ వర్గల్/ ములుగు/ మర్కూక్/ జగదేవ్‌పూర్, నవంబర్ 28*



సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని బంగ్లా ఎక్కి ఆసక్తిగా వీక్షిస్తున్న ప్రజలు



గజ్వేల్ సభకు భారీగా తరలివస్తున్న జనం



గజ్వేల్ ప్రజాఆశీర్వాద సభకు తరలివస్తున్న మహిళలు



గజ్వేల్ ప్రజాఆశీర్వాద సభకు తరలివస్తున్న ప్రజలు



సభా ప్రాంగణం కిక్కిరిసిపోవడంతో రోడ్డుపై ఉండి సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని వింటున్న జనం